www.aksharavelugu.com

అక్షర వెలుగు

జనం కోసం - మన అక్షరం

తెలుగు దిన పత్రిక

శని వారం
30.04.2022

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్
సంపుటి - 01, సంచిక-65
పేజీలు - 4 వెల రూ. 5

ఎడిటర్ :
గోసుకొండ పృథ్వీరాజు

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విలేకరులుగా పనిచేయడానికి ఆహ్వానిస్తున్నాము. సామాజిక దృక్పదం, అవినీతి, అక్రమాలపై అక్షర గళాన్ని వినిపించే దమ్మున్న విలేకరులు 'అక్షర వెలుగు' తెలుగు దిన పత్రికలో పని చేయడానికి ఈ క్రింది మేయిల్ అడ్రస్‌కు వివరాలను పంపండి

Mail: aksharavelugudaily@gmail.com

8985893382

111 జీవో ఎత్తివేతతో అద్భుతమైన పట్టణీకరణ

క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో మంత్రి కెటిఆర్

- రియల్ రంగంలో దూసుకుపోతున్న హైదరాబాద్
- మరో పదిపదిహేనేళ్ల వరకు ఢోకా లేనట్లే
- సృష్టించిన సంపదను ప్రజలకు పంచుతున్నాం
- పారిశ్రామికంగా తెలంగాణ ఎంతగానో పురోగతి
- హైదరాబాద్ అభివృద్ధికి కేరాఫ్‌గా నిలిచింది
- రాష్ట్రంలో కరెంట్ కోతలు లేకుండా చేసిన ఘనత కెసిఆర్‌దే

హైదరాబాద్, ఏప్రిల్ 29 (అక్షర వెలుగు): రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ దూసుకుపోతున్నదని మంత్రి కేటీఆర్ అన్నారు. దేశంలోని మిగతా మెట్రో నగరాల కంటే ఎంతో ముందున్నదని చెప్పారు. మాదాపూర్ హైటెక్స్‌లో జరుగుతున్న క్రెడాయ్ ప్రాపర్టీ షోను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో నిర్మాణ రంగానికి ఎలాంటి ఢోకాలేదన్నారు. మరో 10 నుంచి 15 ఏండ్లు హైదరాబాద్‌కు ఢోకాలేదని స్పష్టం చేశారు. త్వరలో ఫార్మా సిటీని ప్రారంభిస్తామని చెప్పారు. బయటి రాష్ట్రాల వాళ్లు బతుకుదెరువుకోసం తెలంగాణకు వస్తున్నారని, కానీ మనవాళ్లు దుబాయ్ పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. స్థానికులకు ఉపాధి కల్పించేలా క్రెడాయ్ ముందుకు రావాలని సూచించారు. తెలంగాణ యువతకు శిక్షణ ఇవ్వాలన్నారు. అందుకు అవసరమైన సాయి 2

రాష్ట్రంలో పెరిగిన వరి ఉత్పత్తి

- పంట ఉత్పత్తులపై కేంద్రానికి కడుపుమంట
- నీటి సౌలత్ వల్లనే అన్న మంత్రి హరీష్
- జుకోరా ఎత్తిపోతలకు స్పీకర్‌తో కలసి శంకుస్థాపన
- లాభదాయక పంటలనే వేయాలన్న స్పీకర్ పోచారం

నిజామాబాద్, ఏప్రిల్ 29 (అక్షర వెలుగు): రాష్ట్రంలో పండుతున్న ధాన్యాన్ని చూసి కేంద్రమంత్రులే ఆశ్చర్యపోతున్నారని మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వ విధానాల వల్లే ధాన్యం ఈ స్థాయిలో పండుతున్నదని చెప్పారు. రాష్ట్రంలో పంటల సమృద్ధిని చూసి కేంద్రానికి కడుపుమంటగా ఉందని విమర్శించారు. నిజామాబాద్ జిల్లాలోని వర్ని మండలంలో జాకోరా ఎత్తిపోతల పథకానికి స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డితో కలిసి మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. జాకోరా లిఫ్ట్‌ను చూసి విపక్షాలు జీర్ణించుకోలేక పోతున్నాయని విమర్శించారు. నిజాం నవాబులు కట్టిన ప్రాజెక్టులు తప్ప ఏడు దశాబ్దాల్లో గత ప్రభుత్వాలు కట్టినవి ఏవీ లేవన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కరెంటు, ఎరువుల కొరత ఉండేదని చెప్పారు. దానికోసం రాస్తారోకోలు, నిరాహార దీక్షలు చేసే పరిస్థితులు ఉండేవని, ఇప్పుడు వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఉచితంగా ఇస్తున్నామని, ఎరువుల కొరత లేకుండా చూస్తున్నామని చెప్పారు. గతంలో వర్షం కోసం రైతులు ఎదురుచూసేవారని, ఇప్పుడు కాళేశ్వరం, సింగూరు వంటి ప్రాజెక్టులతో ఆకాశం వైపు చూసే 2

జడ్జిల వేతనాలు, ఏడవీ విరమణ ప్రయోజనాలపై చర్చ

- నిబద్ధతతో పనిచేస్తే విజయం సాధించవచ్చు
- సమష్టి కృషితో హైకోర్టుల్లో 126 ఖాళీల భర్తీ
- ఏడాదిలో సుప్రీంకోర్టులో తొమ్మిది మంది కొత్త జడ్జిలు
- హైకోర్టులకు 10 మంది కొత్త ప్రధాన న్యాయమూర్తులు
- హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల 39వ సదస్సులో చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 (అక్షర వెలుగు): సంస్థ పట్ల మద్దతు, నిబద్ధతతో అద్భుత విజయం సాధించవచ్చని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. కొన్ని హైకోర్టుల స్పందన ఎంతో ప్రోత్సాహకరంగా ఉందని తెలిసి సంతోషిస్తున్నానని చెప్పారు. సుప్రీంకోర్టు ఆవరణలో జరిగిన హైకోర్టు జడ్జిల సదస్సును సీజేఐ ఎన్వీ రమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమష్టి కృషితో హైకోర్టుల్లో 2

సాఫ్ట్‌వేర్ ఉద్యోగినికి వరకట్న వేధింపులు

భరించలేక ఆత్మహత్యకుపాల్పడిన టెక్కీ

హైదరాబాద్, ఏప్రిల్ 29 (అక్షర వెలుగు): నగరంలో మరో దారుణం చోటుచేసుకుంది. వివాహం జరిగిన పది నెలలకే వరకట్న వేధింపుల కారణంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని నిఖిత ఆత్మహత్యకు పాల్పడింది. కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలకృష్ణ నగర్ ఫ్లాట్ నెంబర్ 158లో ఈ ఘటన జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. గత ఏడాది రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్లకు చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఉదయ్‌తో నిఖితకు వివాహం జరిగింది. వివాహ సమయంలో రూ. 10 లక్షల నగదుతో పాటు 35 తులాల బంగారాన్ని నిఖిత తల్లిదండ్రులు కట్నంగా సమర్పించారు.అయితే వివాహం జరిగిన కొన్ని నెలలకే నిఖిత తండ్రి పేరిట ఉన్న 4 ఎకరాల భూమిని తనకు ఇవ్వాలని భర్త ఉదయ్ తన భార్యను వేధింపులకు గురిచేశాడు. దీంతో బాధితురాలు ఉరివేసుకుని ఆత్మహత్యకు 2

జానారెడ్డి లేక చిన్నబోయిన శాసనసభ

- కాంగ్రెస్ హయాంలోనే ప్రాజెక్టుల నిర్మాణం
- నల్లగొండ జిల్లా పోరాటాల గడ్డ
- సమస్యల పరిష్కారంలో టిఆర్ఎస్ విఫలం
- రాహుల్ సభకు వేలాదిగా తరలిరావాలి
- ధాన్యం కొనుగోళ్లలో ప్రణాళిక లేని సర్కార్
- సాగర్ సన్నాహక సభలో పిసిసి చీఫ్ రేవంత్

నాగార్జునసాగర్, ఏప్రిల్ 29 (అక్షర వెలుగు): జానారెడ్డి లాంటి పెద్దమనుషులు చట్టసభల్లో లేకపోవడం వల్ల సభలకు గౌరవం తగ్గిందని, ఏ సమస్య వచ్చినా పరిష్కరించే సత్తా ఉన్న నాయకత్వం కాంగ్రెస్ పార్టీలో ఉందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పులులు, సింహాలు ఉన్నాయి.. కానీ ఆ పులులను సింహాలను ఆడించే సత్తా ఉన్న నాయకులు జానారెడ్డి 2

తెలంగాణ ప్రగతిశీల ప్రాంతం

- హైవేల శంకుస్థాపన ట్రైలర్ మాత్రమే
- అమెరికా తరహాలో అభివృద్ధికి చర్యలు
- జాతీయ రహదారులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవంలో గడ్కరీ

హైదరాబాద్,ఏప్రిల్ 29 (అక్షర వెలుగు): తెలంగాణ ప్రగతిశీల ప్రాంతం అని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. అభివృద్ధికి నీరు, పవర్ రవాణా, ట్రాన్స్ ఫోర్ట్, కమ్యూనికేషన్ అవసరమన్నారు. హైవేల శంకుస్థాపన కేవలం ట్రైలర్ మాత్రమేనన్నారు. యూఎస్ స్టాండర్డ్ లో హైవేలు ఉంటాయన్నారు. 26 గ్రీన్ ఎక్స్ ప్రెస్ హైవేల్లో హైదరాబాద్ నుంచే 5 ఉన్నాయన్నారు. 32 3

అగ్ని ప్రమాద బాధితులకు రూ.40 వేల సాయం

తక్షణమే వంట సరుకుల అందచేత: సత్యవతి

హైదరాబాద్, ఏప్రిల్ 29 (అక్షర వెలుగు): ములుగు జిల్లా శనిగకుంట అగ్ని ప్రమాద బాధితులకు రూ.40 వేల ఎక్స్ గ్రేషియా, వంట సరుకులు తక్షణమే అందజేస్తున్నామని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. ములుగు జిల్లా మండపేట మండలం, శనిగకుంట గ్రామంలో గురువారం అగ్ని ప్రమాదానికి గురై 21 గుడిసెలు దగ్ధం అయిన విషయంత 2

ధర్మల్ స్టేషన్లలో బొగ్గు కొరత

విద్యుత ఉత్పత్తిపై తీవ్రంగా ప్రభావం ■ దేశ రాజధాని ఢిల్లీలోనూ విద్యుత్ సంక్షోభం

న్యూఢిల్లీ,ఏప్రిల్29(ఆర్ఎన్ఎ): థర్మల్ పవర్ స్టేషన్లలో బొగ్గు కొరత కారణంగా భారతదేశంలోని పలు రాష్ట్రాలు విద్యుత్తు ఉత్పత్తి లేక అల్లాడుతున్నాయి. ఢిల్లీ, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు ప్రధానంగా బొగ్గు కొరత సమస్యను ఎదుర్కొంటున్నాయి. దీంతో ఆసుపత్రులు, మెట్రో రైళ్లలో అంతరాయాలు ఏర్పడే పరిస్థితులు నెలకొన్నాయి. ఢిల్లీలోని మెట్రో రైళ్లు, హాస్పిటల్స్‌కు విద్యుత్ సరఫరా చేయడంలో ఎదురుదెబ్బ తగులుతుందని ఢిల్లీ ప్రభుత్వం హెచ్చరించింది. పరిస్థితిని అంచనా వేయడానికి విద్యుత్ శాఖ మంత్రి సత్యేందర్ జైన్ అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. దేశ రాజధానికి విద్యుత్ సరఫరా చేసే పవర్ ప్లాంట్‌లకు తగినంత బొగ్గు లభ్యత ఉండేలా చూడాలని అభ్యర్థిస్తూ కేంద్రానికి మంత్రి లేఖ రాశారు.దాద్రీ-2, ఉంచాహర్ పవర్ స్టేషన్ల నుంచి విద్యుత్ స 3

కాంగ్రెస్‌లో నేతల ఐక్యత మూన్నాళ్ల ముచ్చట

రేవంత్ రాకుండా సకలయత్నాలు చేసిన నేతలు ■ నల్లగొండ బదులు సాగర్‌కు మారిన వేదిక

హైదరాబాద్, ఏప్రిల్ 29 (అక్షర వెలుగు): తెలంగాణ కాంగ్రెస్‌లో నేతల ఐక్యత మూన్నాళ్ల ముచ్చటగా మారింది. రాహుల్ గాంధీ రంగంలోకి దిగినా సమస్య సమసిపోలేదు. టీపీసీసీ రేవంత్ రెడ్డి నల్గొండ టూర్‌తో మరోమారు విబేధాలు బయటపడ్డాయి. ఉమ్మడి నల్గొండకు రేవంత్ రావాల్సిన అవసరం లేదని కోమటిరెడ్డి ఇప్పటికే చెప్పారు. తాను గడ్కరీరాకతో బిజీగా ఉన్నానని అన్నారు. నల్గొండలో బలమైన నేతలు ఉన్నారని, పార్టీ బలహీనంగా ఉన్న జిల్లాలకు రేవంత్ వెళ్ళాలని ఆయన సూచించారు. నాగార్జున సాగర్‌కు రేవంత్ వెళ్ళడంపై కోమటిరెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి తాను హాజరు కానని కోమటిరెడ్డి స్పష్టం చేశారు. హనుమకొండలో మే 6న రైతు సంఘర్షణ బహిరంగ సభకు రాహుల్ రానున్నారు. ఈ సభకు జన సమీకరణ, మీటింగ్ ను సక్సెస్ చేసేందుకు జిల్లాల్లో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సన్నాహక సదస్సులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం 2

కొడుకును మట్టుబెట్టిన తండ్రి

ఒంగోలు, ఏఏప్రిల్ 29 (అక్షర వెలుగు): రావినూతల గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. కన్న తండ్రి తన కుమారుడిని గొడ్డలితో నరికి చంపాడు. ఈ ఘటన గురువారం అర్ధరాత్రి మేదరమెట్ల మండలంలోని రావినూతల గ్రామంలో జరిగింది. ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం ... గ్రామానికి చెందిన పులిపాటి మహాలక్ష్మయ్య (37) నిద్రలో ఉండగా, అతని తండ్రి సుబ్బారావు గొడ్డలితో కుమారుడిని నరికి చంపాడు. కుటుంబ కలహాల నేపథ్యంలోనే .. ఈ హత్య జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. విచారణ నిమిత్తం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బాన్స్‌వాడకు రండి..డబుల్ ఇళ్లు చూపిస్తాం

విపక్షాల విమర్శలకు మంత్రి హరీష్ రావు సవాల్

నర్సింగ్ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన

కామారెడ్డి, ఏప్రిల్ 29 (అక్షర వెలుగు): డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణంపై విమర్శలు చేసే పార్టీలు బాన్సువాడ నియోజకవర్గాన్ని చూడాలని మంత్రి హరీష్ రావు అన్నారు. బాన్సువాడ వస్తే తెలంగాణ అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని ప్రతిపక్షాలకు మంత్రి హరీశ్‌రావు సవాల్ విసరారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా బాన్సువాడలో ఎస్.ఆర్.ఎన్. కే డిగ్రీ కాలేజీలో నూతనగా నిర్మించనున్న నర్సింగ్ కాలేజీ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి మాకు మార్గదర్శి అన్నారు. రాజకీయంగా 2

అటవీ విస్తీర్ణం తక్కువున్న జిల్లాల్లో ప్రత్యేక ప్రణాళిక

హరితహారంలో 19.5 కోట్ల మొక్కలు లక్ష్యం

సిఎస్ సోమేశ్ కుమార్ వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 29 (అక్షర వెలుగు): రాష్ట్రంలో ప్రస్తుత సంవత్సరం 19.5 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశిరచుకుందని 2

ఏకకాలంలో 81 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్

చరిత్రలో ఇదే ప్రథమమన్న మంత్రి నిరంజన్

వనపర్తి, ఏప్రిల్ 29 (అక్షర వెలుగు): ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి సంబంధించి 81 వేల ఉద్యోగాలకు ఒకేసారి నోటిఫికేషన్ ఇవ్వడం చరిత్రలో ఎన్నడూ జరుగలేదని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. వనపర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రూప్స్ ఉద్యోగాల కోసం 2

సంపాదకీయం

వ్యాట్ కాదు..

జిఎస్టీపైనా సమగ్రంగా చర్చించాలి !

పెట్రో ధరలు తగ్గకపోవడానికి రాష్ట్రాలే కారణమన్న రీతిలో ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం సృష్టిస్తున్నాయి. విపక్ష పార్టీల నేతలంతా ప్రధాని వ్యాఖ్యలపై మండి పడుతున్నారు. రాష్ట్రాలు పెట్రో ఉత్పత్తులపై వ్యాట్‌ను తగ్గించాలని ప్రధాని మోదీ సూచించడాన్ని ప్రతి ఒక్కరూ తప్పుపట్టారు. తన బాధ్యతల నుంచి తప్పించుకొనేందుకే మోదీ రాష్ట్రాలపై నెపం మోపుతున్నారని విమర్శించారు. పెట్రోల్, డీజిల్‌పై పన్నుల్లో 68 శాతం కేంద్రమే లాక్కొంటోందన్న నిజాలు వెల్లడించారు. కేంద్రం ఎక్సైజ్ డ్యూటీని తగ్గించకుండా రాష్ట్రాలపై విమర్శలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ,తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్ సీఎంలు స్టాలిన్, విజయన్, మమతాబెనర్జీ కూడా ప్రధాని మోదీ వ్యాఖ్యలపై మండిపడ్డారు. ప్రధాని వాస్తవాలను దాచిపెడుతున్నారని స్టాలిన్ ఆరోపించారు. అసలు నిజాలు ప్రజలకు తెలుసన్నారు. మొత్తంగా దేశంలో ఇప్పుడో చర్చ లేచింది. నిజానికి ప్రధాని మోదీకి చిత్తశుద్ధి ఉంటే దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణం చర్చచేయాలి. పెట్రో ధరల పెరుగుదలకు రాష్ట్రాలే కారణమని ఆరోపించడం సమాఖ్య వ్యవస్థకు మంచిది కాదు. కేవలం రాష్ట్రాలే వ్యాట్ తగ్గించాలని చెప్పడం మంచిదే అయినా పన్నుల హేతు బద్ధీకరణ కూడా జరగగాలి. గడిచిన ఆరేళ్లలో కేరళలో పెట్రోలు, డీజిల్‌పై ఒక్కసారి కూడా సేల్స్ ట్యాక్స్‌ను పెంచలేదని ఆ రాష్ట్ర సిఎం విజయన్ చెప్పారు. ప్రధాని మోదీ కొవిడ్ పరిస్థితులపై చర్చించడానికి సీఎంల తో సమావేశం నిర్వహించలేదని, పెట్రోధరల పెంపుపై రాష్ట్రాలను నిందించడానికే భేటీ అయ్యారని అనిపి స్తోంది. ఇదిలా ఉంటే కొన్ని రాష్ట్రాల తీరువల్లే విమాన ఇంధనధరలు కూడా పెరుగు తున్నాయని, ఫలితంగా సామాన్యులకు విమాన ప్రయాణం కష్టమవుతోందని కేంద్ర చమురుశాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పురి చేసిన ఆరోపణలు కూడా సత్యదూరం. నిజానికి పెట్రో ధరలు ఎవరి చేతుల్లో ఉన్నాయో చర్చించాలి. అన్ని వస్తువులను జిఎస్టీ పరిధిలోకి తెచ్చిపెట్రో ధరలను మాత్రం ఎందుకు తేలేకపోయారో విస్తృతంగా చర్చిం చాలి. బెంగాల్, మహారాష్ట్ర, ఢిల్లీలో ఏటీఎఫ్‌పై 25 శాతానికి పైగా వ్యాట్ విధిస్తున్నారని.. ఫలితంగా విమాన టికెట్ ధరలు పెరిగిపోతున్నాయని కేంద్ర చమురు శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పురి చెప్పారు. కేసీఆర్ సర్కారు వ్యాట్ తగ్గిస్తే పెట్రోలు ధర రూ.30 తగ్గుతుందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు కూడా మోదీని వెనకేసుకుని వచ్చేవే తప్ప ప్రజలను ఊరడించే చర్యగా లేదు. నిజానికి ఇది రాష్ట్రాల సమస్య కాదు. ఇది ప్రజల సమస్య. ప్రజలు మోయలేని భారం మోస్తున్నారు. అందుకే ధరలపై సమగ్రంగా చర్చించాలి. హేతుబద్ధ పన్నుల విధానంపై చర్చించాలి. అప్పుడే ప్రజలపై భారం పడదు. అంతేకానీ ఇది కేంద్రం,రాష్ట్రాల మధ్య తగువు కాదని నేతలు గుర్తించాలి. ఆజాదీకా అమృతోత్సవ్ పేరుతో సంబరాలు జరుపుకోవడం కాదు...ప్రజలు తమంత తాముగా సంబరాలు జరుపు కునేలా చేయాలి. భారత జాతీయోద్యమం లక్ష్యం కేవలం బ్రిటిష్ వలసపాలన నుండి విముక్తి పొందడానికే పరిమితం కాలేదు. ఆ తర్వాత ప్రజలకు అభివృద్ధి ఫలాలను అందించగల దేశాన్ని నిర్మించడం కూడా ఆ ఉద్యమ లక్ష్యంలో భాగమే. రెండు శతాబ్దాలకు పైగా సాగిన వలస పాలన ఫలితంగా కడు పేదరికంలో కూరుకుపోయిన ప్రజానీకాన్ని ఆ స్థితి నుండి బైటకు తీసుకురాలేకపోతే స్వాతంత్ర్య ఫలాలు చేదుగానే మిగులుతాయి. నేటికీ ప్రజలకు కడుపునిండా భోజనం దక్కడం లేదు. ఉద్యోగ ఉపాధి రంగాలు దెబ్బ తిన్నాయి. ధరలు ఆకాశాన్‌ఇన అంటుతున్నాయి. ఐతుకు దుర్భరం అవుతున్న వేళ ఉత్సవాలతో ప్రజలను మభ్యపెట్టడం సరికాదు. అభివృద్ధి జరగాలంటే అందుకు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించడం ఎంత అవసరమో అది సామాన్యులకు చేరడం కూడా అంతే అసవరమని మన పాలకులు గుర్తించాలి. స్వాతంత్ర్య అనంతరం ఏర్పడిన ప్లానింగ్ కమిషన్ భారత దేశాభివృద్ధికి సంబంధించి దార్శనిక దృక్పథా న్నే అనుసరించింది. ఆర్థికాభివృద్ధి ప్రణాళికలో, దేశంలోని మౌలిక వసతుల అభివృద్ధి క్రమంలో భాగంగా సిఎస్ఐఆర్ (కౌన్సిల్ ఫర్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్), ఐసిఎఆర్ (ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చరల్ రిసెర్చ్) వంటివి ఏర్పడి మన దేశ స్వంత సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించ దానికి దోహదం చేశాయి. సైన్స్, టెక్నాలజీతో బాటు ఉన్నత విద్యను పెంపొందించే ఐఐటిల వంటి కొత్త సంస్థలు ఏర్పడ్డాయి. అయితే, మోదీ ప్రభుత్వం ఇందుకు పూర్తి వ్యతిరేక దిశలో వ్యవహరించడం మొదలైంది. ప్లానింగ్ కమిషన్ ను ఎత్తివేసింది. నీతి ఆయోగ్ ఉత్సవ విగ్రహాలా మారింది. కేంద్రరాష్ట్ర సంబంధాలు దెబ్బతిన్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ స్వతంత్రంగా నిలదొక్కుకోగలిగినప్పుడే స్వాతంత్రోద్యమం తన లక్ష్యాన్ని నెరవేర్చగలుగుతుంది. మోడీ వచ్చాక బిజెపిలో పెద్దతరం అంతరించింది. మేధావులు కూడా దూరమయ్యారు. ఇప్పుడాంతా మోదీయిజమే నడుస్తోంది. ధరను పెంచడం,జిఎస్టీ వాతలు పెట్టడం, అదానీ, అంబానీలకు దోచి పెట్టడం, ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్మడం,బ్యాంకులకు రుణాల ఎగవేత దారులకు అండగా నిలవడంవంటివన్నీ కళ్లముందు కదలాడుతున్నాయి. బిజెపిలో బుద్ధిజీవులెవరూ మోదీని నిలదీసే పరిస్థితి లేదు. వారి చెప్పిందే ఆర్థిక విధానం..వారు చెప్పిందే రాజకీయ విధానం..వారు చెప్పిందే విదేశాంగ విధానం. ఇలా దేశాన్ని గుప్పిట్లో పెట్టుకుని మోదీ ముందుకు సాగుతున్నారు. ప్రజల సమస్యలు వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎక్కడా చర్చ సాగడంలేదు. పెట్రో ధరలు కావచ్చు...జిఎస్టీ వాతలు కావచ్చు... ఇప్పుడు వారికి కనిపించడం లేదు. ముక్కుపిండి వసూలు చేయడం అలవాటు చేసుకున్నారు. ఉదాహరణకు హెల్త్ ఇన్సూరెన్స్ చేసుకున్న బడుగు జీవులపై 5 లక్షల పాలసీకి ఏటా పదిహేను వేలు కట్టాల్సి వస్తే దానికి రెండున్నర వేలు జిఎస్టీ కట్టాల్సి వస్తోంది. ఇది మచ్చుకు మాత్రమే. దోపిడీ ఎంతగా ఉందో చెప్పడానికి మాత్రమే. ఇలాంటి దోపిడీని అరికట్టాలి. ప్రాంతీయపార్టీలు ఉమ్మడి ఎజెండాతో ప్రజల పక్షాన పోరాడితే తప్ప ప్రజలు కూడా ఆదరించరని గుర్తించాలి. జిఎస్టీ కారణంగా దేశంలో అన్నిరంగాలు కుదేలయ్యాయి. జిఎస్టీని హేతుబద్ధీకరించాలి. దేశంలో హేతుబద్ధపన్నుల విధానం రావాలి.

పృథ్వీరాజ్ గోనుకొండ
ఎడిటర్

కాంగ్రెస్‌లో నేతల ఐక్యత మూన్నాళ్ల ముచ్చట

(మొదటి పేజీ తరువాయి) వెళ్తున్నారు రేవంత్ నల్గొండ టూర్ ను వ్యతిరేకించారు ఆ జిల్లా సీనియర్ నేతలు. ముందు నల్గొండ టౌన్లోనే సన్నాహక సదస్సు నిర్ణయించింది పీసీసీ. భువనగిరి ఎంపీ, పీసీసీ క్యాంపెయిన్ స్టార్ కోమటిరెడ్డితో పాటు మరో ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లాలో సన్నాహక సదస్సు అవసరం లేదని చెప్పినట్టు తెలుస్తోంది. అటు రేవంత్ వర్గం కూడా అన్ని జిల్లాల తరహాలోనే నల్గొండలోనే సన్నాహక సదస్సు నిర్వహిస్తామని చెప్పింది. ఎట్టి పరిస్థితుల్లో రేవంత్ నల్గొండ లో పర్యటిస్తారని డీసీసీకి ఆదేశాలు వెళ్లినట్టు తెలుస్తోంది. సీనియర్ నేత, మాజీ సీఎల్పీ లీడర్ జానారెడ్డి జోక్యం చేసుకొని... నల్గొండలో కాకుండా తన సొంత నియోజకవర్గం నాగార్జున్ సాగర్ లో సన్నాహక సదస్సు ఏర్పాటు చేయించారు. సాగర్ లో సీనియర్ లీడర్ జానారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రేవంత్ మీటింగ్ కు వెళ్తున్నట్టు ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో తమకు ఒక్క సర్పంచ్ కూడా లేదని... అక్కడ పార్టీపై దృష్టి పెట్టాలని పరోక్షంగా విమర్శలు చేశారు. రాహుల్ సభ సక్సెస్ పై తాను దృష్టి పెట్టినట్లు తెలిపారు. అవసరమైతే రేవంత్ సభకు తమ వాళ్లను పంపిస్తున్నానన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు రూ.40 వేల సాయం

(మొదటి పేజీ తరువాయి) ప్రమాదంలో 40 కుటుంబాలు నిరాశ్రయులు కావడంతో వెంటనే వారికి పునరావాస చర్యలు చేపట్టి, నష్ట పరిహారం అందిస్తున్నట్లుమం మంత్రి ప్రకటించారు. గిరిజన సంక్షేమ శాఖ నుంచి 40 కుటుంబాలకు 25 వేల రూపాయల చొప్పున వెంటనే ఎక్స్ గ్రేషియా అందిస్తున్నామని వెల్లడించారు. అదేవిధంగా రెవెన్యూ శాఖ నుంచి నష్టపోయిన కుటుంబాలకు 15వేల రూపాయల నష్టపరిహారం, 25 కిలోల బియ్యం, 1800 రూపాయల విలువైన 12 వస్తువుల వంట సామగ్రి కిట్ అందిస్తున్నట్లు తెలిపారు. అగ్ని ప్రమాదంలో గుడిసెలు పూర్తిగా కాలిపోవడం తో వారు కుదటపడే వరకు ప్రభుత్వమే పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి, వారికి అన్ని వసతులు కల్పిస్తుందని హామీ ఇచ్చారు. ఈ మేరకు కార్యదర్శులు, కలెక్టర్, సంబంధిత అధికారులతో మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని, అధైర్యపడవద్దని వారికి ధీమా కల్పించారు

సాఫ్ట్‌వేర్ ఉద్యోగినికి వరకట్న వేధింపులు

(మొదటి పేజీ తరువాయి) పాల్పడినట్లు తెలుస్తోంది. దీంతో గురువారం అర్ధరాత్రి తమ కుమార్తె మృతదేహంతో నిఖిత తల్లిదండ్రులు అల్లుడి ఇంటి ముందు ఆందోళనకు దిగారు. నిఖిత ఆత్మహత్యకు కారణమైన ఉదయ్, అతడి కుటుంబ సభ్యులను శిక్షించాలని కోరుతూ నిరసన తెలిపారు. అయితే హైదరాబాద్‌లో నిఖిత మృతి చెందగా.. ఆమె అంత్యక్రియలు అత్తగారింటి దగ్గర చేయడానికి తీసుకురాగా పోలీసులు అడ్డగించి మృతదేహాన్ని కస్బెకట్కూరుకు తరలించాలని సూచించారు. దీంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సిరిసిల్లలో రెండు గంటల పాటు ఉద్రిక్తత నెలకొంది.

111 జీవో ఎత్తివేతతో అద్భుతమైన పట్టణీకరణ

క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో మంత్రి కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి) ప్రభుత్వం అందిస్తుందని హామీ ఇచ్చారు. దక్షిణ తెలంగాణపై క్రెడాయ్ దృష్టిపెట్టాలని సూచించారు. సీఎం కేసీఆర్‌ను విమర్శించ డమే విపక్షాలకు తెలుసునని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణకు ఏం చేస్తారో విపక్ష నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో ఏడు శాతం గ్రీన్ కవర్ పెంచిన ఏకైక సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో సంపద సృష్టిస్తున్నాం, దానిని ప్రజలకు పంచుతున్నామని మంత్రి కేటీఆర్ అన్నారు. నిర్మాణరంగం వల్ల సంపద పెరుగుతోందని అన్నారు. తెలంగాణలో పారిశ్రామికీ కరణ కూడా వేగంగా జరుగుతున్నదని చెప్పారు. తెలంగాణలో ఏ మూలకెళ్లినా ఎకరం భూమి విలువ రూ.15 లక్షలకు తక్కువగా లేదని చెప్పారు. రాష్ట్రం సిద్ధించినప్పుడు మన తలసరి ఆదాయం రూ.లక్షా 24 వేలు అని, ఏడేండ్ల తర్వాత అది రూ.2.78 లక్షలకు చేరిందన్నారు. వ్యవసాయం తరువాత అత్యధిక ఉపాధి కల్పిస్తున్నది నిర్మాణరంగమేనని చెప్పారు. దేశంలో 70 శాతం మంది గ్రామాల్లో నివసిస్తున్నారని, నిర్మాణరంగం వల్ల సంపద సృష్టి జరుగుతున్నదని తెలిపారు. హైదరాబాద్ లాంటి నగరాలే దేశానికి ఆర్థిక శక్తిగా ఉన్నాయని వెల్లడించారు. నగరాల విస్తరణకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాలన్నారు. దేశంలో సంపద సృష్టించే నగరాల అభివృద్ధి కోసం ఏటా రూ.10 వేల కోట్లు కేటాయించాలని ప్రధాని మోదీని సీఎం కేసీఆర్ కోరారని, అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మౌలిక వసతుల కల్పనలో హైదరాబాద్ అన్ని నగరాల కంటే ముందున్నదని కేటీఆర్ అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల వారు నగరంలో స్థిరపడ్డారని చెప్పారు. కొవిడ్ సమయంలో ఇతర రాష్ట్రాల రోగులు ఇక్కడ వైద్యం చేయించుకున్నారని వెల్లడించారు. హైదరాబాద్ హెల్త్, ఎడ్యుకేషన్ హబ్‌గా మారిందని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను త్రీ సిటీగా ఐక్యరాజ్యసమితి గుర్తించిందని తెలిపారు. నగర అభివృద్ధిపై బీజేపీ ఎంపీలే ప్రశంసలు కురిపిస్తున్నారని చెప్పారు. గతంలో ఎండాకాలం వస్తే జలమండలి ముందు ధర్నాలు జరిగేవని, ఇప్పుడు హైదరాబాద్‌లో తాగునీటి సమస్య లేకుండా చేశామని వెల్లడించారు. గతంలో ఏ పండుగ వచ్చినా అల్లర్లు జరిగేవి, తెలంగాణ వచ్చిన తర్వాత కుల, మత అల్లర్లు లేవన్నారు. తెలంగాణలో పారిశ్రామికీకరణ వేగంగా జరుగుతున్నదని చెప్పారు. తెలంగాణ రాకముందు కరెంటు కోతలు ఉండేవని, రాష్ట్రం వచ్చిన తర్వాత ఆరు నెలల్లోనే ఆ సమస్య లేకుండా చేశామన్నారు. సాగుకు 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. కొన్ని రాష్ట్రాల్లో బిల్డింగ్ కట్టాలంటే లంచాలు చెల్లించాల్సిందేనని, కానీ రాష్ట్రంలో భవనాల అనుమతుల్లో అవినీతి లేకుండా చేశామన్నారు. 2022 నాటికి అందరికీ ఇండ్లు కట్టిస్తామని ఒక పెద్దాయన చెప్పాడని ప్రధాని మోదీని ఉద్దేశించి అన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ప్రగల్భాలు పలికారని విమర్శించారు. ప్రభుత్వాన్ని నడపడమంటే ఇల్లు నడిపినంత ఈజీ కాదని మంత్రి కేటీఆర్ అన్నారు. కేవలం ఐటీ రంగం అభివృద్ధి చెందితే రాష్ట్రం ప్రగతి సాధించదని చెప్పారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని తెలిపారు. 111 జీవో తన కోసమే ఎత్తివేశారని ఒక పిచ్చోడు మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. 111 జీవో పరిధిలో లక్షా 30 వేల ఎకరాలు ఉన్నాయని, అవన్నీ తనవేనా అని ప్రశ్నించారు. జీవో ఎత్తివేస్తామని సీఎం కేసీఆర్ గతంలోనే హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ జీవో పరిధిలో అద్భుతమైన కొత్త నగరాన్ని సృష్టించవచ్చని తెలిపారు. దేశంలో కెల్లా హైదరాబాద్ బెస్ట్ సిటీ అని వెల్లడించారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో రోడ్లు, మౌలిక సదుపాయాలు అద్భుతంగా ఉన్నాయని చెప్పారు. నగరంలో రోడ్ల అభివృద్ధిని చూసీ సీజేఐ ఎన్వీ రమణ మెచ్చుకున్నారని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పక్క రాష్ట్రాల నుంచి బిల్డర్లు వస్తున్నారని పేర్కొన్నారు. మన దగ్గర నుంచి ఎంత బిల్డర్లు బయట రాష్ట్రాలకు వెళ్తున్నారని అడిగారు. హైదరాబాద్‌లో తాగునీటి సమస్య లేకుండా చేశామని మంత్రి కేటీఆర్ అన్నారు. తాగునీటికోసం జంట జలాశయాలపై ఆధారపడాల్సిన అవసరం లేదని చెప్పారు. భవిష్యత్‌లో హైదరాబాద్‌లో ప్రతిరోజు తాగునీరు ఇస్తామని ప్రకటించారు. డిసెంబర్‌లోపు వందశాతం ఎస్‌టీపీ పనులు పూర్తవుతాయని స్పష్టం చేశారు.

శనిగకుంటలో భారీ అగ్నిప్రమాదం

దాదాపు 40 పూరిగుడిసెలు దగ్ధం

ప్రమాద బాధితులకు అండగా ఉంటామన్న ఎర్రబెల్లి

ప్రమాదస్థలిని సందర్శించిన ఎమ్మెల్యే సీతక్క

ములుగు, ఏప్రిల్ 29 (అక్షర వెలుగు): ములుగు జిల్లాలోని మంగపేట మండలం శనిగకుంటలో జరిగిన భారీ అగ్ని ప్రమాదం ఘటనలో 40 గుడిసెలు దగ్ధం అయ్యాయి. ఈఘటన పట్ల పంచాయతీరాజ్ శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రమాదంలో నష్ట పోయిన కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. విషయం తెలుసుకున్న వెంటనే మంత్రి జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడి ఘటనకు దారి తీసిన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అవసరమైన సహాయక, పునరావాస చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కాగా, శనగ కుంటలో గురువారం సాయంత్రం వచ్చిన ఈదురుగాలులతో పొలాల్లోని ఎరగడి మంటలు అంటుకొని అగ్ని ప్రమాదం సంభవించడంతో సుమారు 40 ఇళ్లు దగ్ధమయ్యాయి. కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క శుక్రవారం ఉదయం జిల్లాలోని మంగపేట మండలం శనగకుంటలో పర్యటించారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాద బాధితులను ఎమ్మెల్యే ఓదార్చారు. బాధితులకు తక్షణసాయం అందించాలని స్థానిక అధికారులను ఆదేశించారు. అగ్ని ప్రమాద బాధితులకు గిన్నెలు, దుప్పట్లు, నిత్యావసర వస్తువులను ఎమ్మెల్యే సీతక్క పంపిణీ చేశారు.

బాన్స్‌వాడకు రండి..డబుల్ ఇళ్లు చూపిస్తాం

(మొదటి పేజీ తరువాయి) అనుభం ఉన్న నేత, బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధిపై దూరదృష్టి ఉన్న నేతే కాకుండా డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణంలో పోచారం ముందు వరసలో ఉన్నారని మంత్రి ప్రశంసించారు. స్పీకర్ పోచారంను అంకుల్ అంటూ మంత్రి సంబోధిస్తూ ప్రసంగాన్ని ప్రారంభిచడంతో సభా ప్రాంగణంలో నవ్వులు పూసాయి. కాళేశ్వరం ప్రాజెక్టు సాధ్యమేనా అని మాట్లాడిన రాజకీయ పార్టీలు ఇప్పుడు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. ప్రాజెక్టుల నిర్మాణంపై అవినీతి ఆరోపణలు చేసి విపక్షాలు భంగపడ్డాయన్నారు. ఇంత పెద్ద ప్రాజెక్టు దేశంలో ఎక్కడా నిర్మించ లేదు. ఇది ముఖ్యమంత్రి చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ హయాంలో నిజాంసాగర్ ఎండిపోయింది నిజం కాదా అని సూటిగా ప్రశ్నించారు. రైతులకు సాగు, ప్రజలకు తాగునీరు ఇచ్చిన ఘనత ఒక్క టీఆర్ఎస్ పార్టీదేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అవరసం ఉన్నా లేకున్నా సిజేరియన్‌లు చేస్తున్నారు. ఇందుకు కుటుంబ సభ్యులే సహకరిస్తున్నారని, ఇది మంచి పరిణామం కాదన్నారు. తొందరపడి సిజేరియన్‌లను ప్రోత్సహించ వద్దని మంత్రి సూచించారు. వీటి వల్ల శిశువుకు తల్లి ముర్రు పాలు అందడంలేదు. దీంతో శిశువులు చాలా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశ కార్యకర్తలు, వైద్యాధికారులు నార్మల్ డెలివరీ చేసుకునేలా కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. అలాగే బాన్సువాడ దవాఖానలో నూతన డాక్టర్లను మంజూరు చేస్తామని అన్నారు. నూతన పోస్టుమార్టం రూమ్ నిర్మాణం చేస్తామన్నారు. కరోనా సమయంలో అంగన్ వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు బాగా పనిచేశారు. ఇదే స్ఫూర్తితో ప్రజలకు సేవలు అందించడంలో ముందుండాలన్నారు. కార్యక్రమంలో స్పీకర్పోచారం తదితరులు పాల్గొన్నారు.

జడ్జిల వేతనాలు, పదవీ విరమణ ప్రయోజనాలపై చర్చ

(మొదటి పేజీ తరువాయి) 126 ఖాళీలను ఏడాదిలోపు భర్తీ చేయగలిగామని వెల్లడించారు. మరో 50 నియామకాలు త్వరలో జరిగే అవకాశం ఉందని చెప్పారు. ఇప్పటికీ ఖాళీలున్న హైకోర్టు సీజే పేర్లను పదోన్నతి కోసం పంపాలని కోరారు. ఏడాది కాలంలో సుప్రీంకోర్టులో తొమ్మిది మంది కొత్త జడ్జిలు, హైకోర్టులకు 10 మంది కొత్త ప్రధాన న్యాయమూర్తులు వచ్చారని చెప్పారు. తనకు సహకరించిన కొలీజియం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సదస్సులో హైకోర్టు జడ్జిల నియామకం, తదుపరి చేపట్టాల్సిన చర్యలు, జడ్జిల వేతనాలు, పదవీ విరమణ తర్వాత ప్రయోజనాలు పెంచడంపై చర్చించారు.దేశంలోని హైకోర్టుల్లో న్యాయమూర్తుల నియామకానికి పేర్లు సూచించాలని సంబంధిత కోర్టు ప్రధాన న్యాయమూర్తులను సీజేఐ జస్టిస్ రమణ కోరారు. ఖాళీలను భర్తీ చేయడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సమష్టి కృషితో వివిధ హైకోర్టులలోని 126 ఖాళీలను ఒక సంవత్సరం లోపు భర్తీ చేయడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సమష్టి కృషితో వివిధ హైకోర్టులలోని 126 ఖాళీలను ఒక సంవత్సరం లోపు భర్తీ చేయగలిగామని.. త్వరలో మరో 50 నియామకాలు జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా న్యాయవ్యవస్థలో సంస్థాగత, చట్టపరమైన సంస్కరణలు అమలుకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ లలిత్, జస్టిస్ ఏఎం ఖన్విల్కర్ సహా అన్ని రాష్ట్రాల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సంబంధిత కోర్టు ప్రధాన న్యాయమూర్తులను సీజేఐ జస్టిస్ రమణ కోరారు. ఖాళీలను భర్తీ చేయడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సమష్టి కృషితో వివిధ హైకోర్టులలోని 126 ఖాళీలను ఒక సంవత్సరం లోపు భర్తీ చేయగలిగామని.. త్వరలో మరో 50 నియామకాలు జరుగుతాయని హైకోర్టు న్యాయమూర్తుల వేతనాలు, పదవీ విరమణ తర్వాత ప్రయోజనాలను పెంచడం వంటి అంశాలపై సమాలోచనలు జరిపారు.హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల 39వ సదస్సు సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. న్యాయవ్యవస్థలో సంస్థాగత, చట్టపరమైన సంస్కరణలు అమలుకు శ్రీకారం చుట్టడంపై చర్చించారు.జస్టిస్ ఎన్‌వీ రమణ అధ్యక్షతన సుప్రీంకోర్టు ఆవరణలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల 39వ సదస్సు నిర్వహించారు. ఆరేళ్ల విరామం తర్వాత మళ్లీ ఈ సదస్సు జరిగింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ లలిత్, జస్టిస్ ఏఎం ఖన్విల్కర్ సహా అన్ని రాష్ట్రాల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

ఏకకాలంలో 81 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్

(మొదటి పేజీ తరువాయి) యువతకు ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. అంతకుముందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ ముందుచూపుతో ఆలోచించి నూతన జోనల్ వ్యవస్థకు ఆమోదం తీసుకువచ్చారన్నారు. దీంతో తొలిసారి 95 శాతం ఉద్యోగాలు స్థానికులకే లభించనున్నాయని మంత్రి వివరించారు. నిరుద్యోగులు ప్రభుత్వ కోచింగ్ సెంటర్లను సద్వినియోగం చేసుకుని ఉద్యోగ సాధనలో విజయం సాధించాలని మంత్రి సూచించారు.

రాష్ట్రంలో పెరిగిన వరి ఉత్పత్తి

(మొదటి పేజీ తరువాయి) ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూడటమే బీజేపీ పని అని విమర్శించారు. నరేంద్ర మోదీ పాలనలో బు÷-లలెట్ రైలు రాలేదుకానీ.. ఉన్న రైళ్లను, రైల్వే స్టేషన్లను అమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏ పంటకు డబ్బు అధికంగా వస్తుందో అదే పంట వేసి లాభం పొందాలని, పంటల సాగు చేసే విషయంలో రైతుకురైతే శత్రువు కాకుడదని రైతువేదికలను పత్తాలు అడటానికి, మద్యపాన కేంద్రాలుగా మార్చొద్దని సూచించారు. అత్యధిక దిగుబడులు సాధించడంలో మా నియోజకవర్గ రైతులు అందరికి ఆదర్శమని, ఆయిల్ పామ్‌కు మంచి గిరాకీ ఉంది.. రైతన్న చేయి ఎప్పుడూ పైనే ఉండాలి.. అప్పులు తీసుకుని పంటలు పండించే స్థితి నుండి సొంతంగా పెట్టుబడులతో అత్యధిక లాభాలు రావాలన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష అన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు కాకుండా మిగిలిపోయినా భూమిని సాగులోకి తీసుకురావడమే నా లక్ష్యమన్నారు. నిజామాబాద్ జిల్లా వర్ని మండలం జాకోరాలో 69.52 కొట్ల వ్యయంతో నిర్మిస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ నారాయణ రెడ్డి, ఇరిగేషన్ అధికారులు .జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

అటవీ విస్తీర్ణం తక్కువున్న జిల్లాల్లో ప్రత్యేక ప్రణాళిక

(మొదటి పేజీ తరువాయి) ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. హరితహారం కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడం వల్ల రాష్ట్రంలో పచ్చదనం, అటవీ విస్తీర్ణం 7 .70శాతం పెరిగిందని ఆయన గుర్తుచేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు సీఎస్ సోమేశ్ కుమార్ శుక్రవారం బి.ఆర్.కె.ఆర్ భవన్ నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, రాష్ట్రంలో తెలంగాణకు హరితహారం, దళిత బంధు, యాసంగి వరి ధాన్యం సేకరణ అమలుపై సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుత

మ్యాచ్ లో గెలుపొందిన హుస్నాబాద్ జట్టు

సంగారెడ్డి, ఏప్రిల్ 29 (అక్షర వెలుగు): సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండల్ హస్నాబాద్ గ్రామంలో కీర్తిశేషులు మొటికె సంగమేశ్వర్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్నరు.హస్నాబాద్ మరియు ఔరంగ నగర్ ఇరు జట్లు ఫైనల్ మ్యాచ్లో తలపడ్డాయి ఈ మ్యాచ్లో హస్నాబాద్ జట్టు ఘన విజయం సాధించింది మ్యాచ్ లో గెలుపొందిన హుస్నాబాద్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి మరియు ఎంపీపీ మమత అశోక్ బహుమతి అక్షరాల 30 వేల రూపాయలు నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో హస్నాబాద్ సర్పంచ్ హనుమంతు సింగీతం సర్పంచ్ సంతోష్ నగర్ సర్పంచ్ నాగార్జున హుస్నాబాద్ సర్పంచ్ సొసైటీ డైరెక్టర్ విశ్వనాథ్ హస్నాబాద్ జట్టు సభ్యులు యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మేడక్ కలెక్టరేట్ నందు అంబలి కేంద్రం ప్రారంభం

డి.ఆర్.డి.ఓ. శ్రీనివాస్

మెదక్, ఏప్రిల్ 29 (అక్షర వెలుగు): సత్య సాయి సమితి సౌజన్యంతో హవేళిఘనపూర్ కు చెందిన రాజ రాజేశ్వరి బిన్నీ మోదరన్ పారాబాయిల్డ్ రైస్ మిల్లు వారు మెదక్ కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని డి. ఆర్. డి. ఓ. శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ప్రజావాణికి జిల్లా నలుమూలాల నుండి వచ్చిన ప్రజలు అంబలిని కాస్త సేదతీరారు. ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ ఎండలు మండిపోతున్న తరుణంలో కలెక్టరేట్ కు వివిధ పనుల నిమిత్తం వచ్చే వారి కోసం, ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చుటకు డి. ఆర్. డి. ఓ. ఆధ్వర్యంలో చలివేంద్రంతో పాటు సత్యసాయి సంస్థ వారు అంబలి కేంద్రాన్ని ప్రారంభించడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.డి. మైన్స్ జయరాజ్, డి. ఎన్. ఓ. శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ. ఓ. మన్నాన్ తదితరులు పాల్గొన్నారు.

తడి చేత్త పోడి చేత్త వేరు చేయ్యని టేక్మాల్ మండలం హాసన్ మహ్మద్ పల్లి గ్రామ పంచాయతీ

మెదక్, అందోల్, **ఏప్రిల్ 29 (అక్షర వెలుగు):** మెదక్ జిల్లా అందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండలం హాసన్ మహ్మద్ పల్లి గ్రామ పంచాయతీ గ్రామంలో ఇంటి ఇంటి నుంచి తడి చేత్త పోడి చేత్త సేకరించి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన డంప్ యార్డ్ లో వెయ్యాలి కానీ అక్కడ అవన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి కి ఏమీ పట్టింపు ఉండదు తడి చేత్త పోడి చేత్త వేరు చేసి వేరు వేరు గా వేస్తారు కానీ ఇక్కడ గ్రామ శివారులో ఫారెస్ట్ భూమిలో చేత్తను పారబోస్తారు డంప్ యార్డ్ కోసం ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చు చేసి నిర్మాణం చేశారు గ్రామ పంచాయతీ సిబ్బందితో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇష్టానుసారంగా పని చేస్తున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హరితహరం కోసం ప్రతి గ్రామ పంచాయతీ లో మొక్కలు నాటాలని వారం రోజుల క్రితం దళిత బంధు కార్యక్రమం ప్రారంభం చేయాడానికీ విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ ఆరోగ్య శాఖ మంత్రి హరిష్ రావు, అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, వస్తున్నారని అడవుడిగా మొక్కలు నాట్యారు కానీ నీరు లేక ఎండిపోయిన సంఘటన చోటు చేసుకుంది కోన్ని హరితహరం మొక్కలు నాటలేక కుప్పలు తెప్పలుగా ఎక్కడ పడితే అక్కడ మొక్కలు పడేశారు మొక్కలు ఎండిపోయిన సంబ్బదిత గ్రామ పంచాయతీ కార్యదర్శి మాత్రం చూసి సుదనంటుగా వ్వవరిస్తున్నారు..ఈ విషయం పై వివరణ కోసం రిపోర్టర్ ఫోన్ చేస్తే ఫోన్ హన్సర్ చేయడం లేదు ఎప్పుడూ చూసిన పంచాయతీ భవనంకు తాళం దర్శనం ఇస్తుంది ప్రజలకు అందుబాటులో వుండని పంచాయతీ కార్యదర్శి..హరితహరం కార్యక్రమానికి గ్రామ స్థాయిలో ఉన్న పంచాయతీ కార్యదర్శి బాధ్యత వహించాల్సిన కార్యదర్శి హరితహరం మొక్కలపై దృష్టి పెట్టలేక విఫలమవుతున్నారు..పలు ఆరోపణలు వినవస్తున్నాయి..గ్రామ పంచాయతీ కార్యదర్శి పై ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు ప్రజాప్రతినిధులు కోరుతున్నారు మెదక్ జిల్లా నియోజకవర్గం టేక్మాల్ గ్రామ యువకుడు సుబేదార్ శ్రీనివాస్ అకాల మరణం తీవ్ర బాధాకరం . ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనరసింహ గారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మ రమేశ్, సర్వాణి మల్లేశం, ఉప సర్పంచ్ ప్రేమ్ కుమార్ చల్ల అడివప్ప కో ఆప్షన్ మెంబర్ షేక్ మజహర్, భక్తుల కిశోర్, ఆశిల సాగర్ జెడ్పిటిసి సర్వాణి సరోజా మల్లేశం జైపాల్ నాయక్ బేగరి యోహన్ మూడవథ్ హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మే 2నుంచి హైకోర్టుకు సెలవులు

హైదరాబాద్, ఏప్రిల్ 29 (అక్షర వెలుగు): హైకోర్టుకు వేసవి సెలవులు ప్రకటించారు. మే 2నుంచి జూన్ 3 వరకు సమ్మర్ వెకేషన్ కొనసాగుతుందని హైకోర్టు రిజిస్ట్రార్ వెల్లడించారు. జూన్ 6న హైకోర్టు కార్యకలాపాలు తిరిగి ప్రారంభంకానున్నాయి. సెలవుల్లో అత్యవసర కేసులను విచారించనున్నారు. మే 5, 12, 19, 26, జూన్ 2న కోర్టు ప్రత్యేక బెంచ్?లు విచారణ కొనసాగిస్తాయి. ప్రతి సోమవారం పిటిషన్లు దాఖలు చేయడానికి అవకాశం ఉంటుంది. సోమవారం దాఖలైన పిటిషన్?లను హైకోర్టు గురువారం విచారించనుంది.

మే 6న వరంగల్‌లో జరిగే రైతు సంఘర్షణ సభను జయప్రదం చెయ్యండి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నాయకులు లక్కినేని సురేందర్ రావు

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 29 (అక్షర వెలుగు): ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పినపాక నియోజకవర్గ కేంద్రంలోని మణుగూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పినపాక నియోజకవర్గ పరిధిలోని 7 మండలాలు మరియు పట్టణ కేంద్రాల నుంచి వరంగల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మే 6న జరిగే రైతు సంఘర్షణ సభకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ గారు వస్తున్న నేపథ్యంలో ప్రతి మండలం నుంచి గ్రామాల నుంచి 2000 వేల జనాభా తగ్గకుండా పినపాక నియోజకవర్గం నుంచి 14000 వేల మంది సభకు హాజరయ్యే విధంగా చొరవ తీసుకోవాలనీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నాయకులు లక్కినేని సురేందర్ రావు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బట్ట విజయ్ గాంధీ, లక్కినేని సాయి కృష్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఎస్ టి సెల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మాలోత్ కోటేష్ మండల అధ్యక్షులు గురిజల గోపి, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు వరలక్ష్మి రేవంత్ యువసేన జిల్లా కన్వీనర్ వాసపాకుల రాంబాబు, పడిగా సమ్మయ్య, ఆల్లపల్లి మాజీ ఎంపీపీ బురుగుల నరసయ్య, సాజన్య మహిళా టౌన్ ప్రెసిడెంట్, దేవి రామ్మూర్తి కొడం, సాంబశివరావు షరీఫ్ సుధాకర్ రెడ్డి, సతీష్ రాజ్, నాగేంద్ర బాబు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

అచ్చన్నపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధ్యానం కోనుగోలు కేంద్రం ప్రారంభించిన ఇన్చార్జి తాసిల్దార్ మధుసూదన్ గౌడ్, ఐకేపీ సిసి రాములు

మెదక్, ఏప్రిల్ 29 (అక్షర వెలుగు): మెదక్ జిల్లా అందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలో అచ్చన్నపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వారి కోనుగోలు కేంద్రం ప్రారంభించిన ఇన్చార్జి తాసిల్దార్ మధుసూదన్ గౌడ్ ఐకేపీ సిసి రాములు, ఐకేపీ కమిటీ సభ్యులు ప్రారంభం చేశారు ఈసందర్భంగా ఐకేపీ సిసి రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ డిఆర్డిఏ ఐకేపీ ద్వారా కోనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం గిట్టుబాటు ధర కల్పించింది (ఎ) గ్రేడ్ ధర1960/రూ.,ఒక క్వింటాలుకు, సాధారణ రకం (బి) గ్రేడ్ ధర 1940/రూ క్వింటాలుకు రూపాయలుగా ప్రభుత్వం నిర్ణయించింది కానీ రైతులు తమ భూమి పాస్ బుక్, బ్యాంకు ఖాతా పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపిని జతపరచీ ఐకేపీ సిబ్బందికి ఇవ్వాలి,ఉన్న రైతు భూమి మీద మరోకరి భూమి పాస్ బుక్ ఇవ్వకుండా దని ఐకేపీ సిసి రాములు తెలిపారు ఈకార్యక్రమంలో ఐకేపీ సిబ్బంది టేక్మాల్ సిసి దుర్గా గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సురేష్, ప్రభాకర్, ఎంపీటీసీ మొహన్, చంద్రు తాండా సర్పంచ్ సర్దార్, కవిత అశోక్, స్వామి, వోభి లింగమ్మ, రైతులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం

నాగార్జునసాగర్, ఏప్రిల్ 29, (అక్షర వెలుగు): కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం నాగార్జునసాగర్ లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సమావేశానికి టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, మాజీ మంత్రులు గీతారెడ్డి, రాంరెడ్డి దామోదర్ రెడ్డి హాజరయ్యారు. రేపంత్కు అభిమానులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పీసీసీ హెూదాలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో తొలిసారిగా పార్టీ కార్యక్రమంలో రేవంత్ పాల్గొన్నారు.

తెలంగాణ ప్రగతిశీల ప్రాంతం

(మొదటి పేజీ తరువాయి) హైవే కనెక్టివిటీ ఉందన్నారు. హైదరాబాద్ రింగ్ రోడ్డు కోసం మంజూరుకు అనుమతిచ్చామన్నారు. మూడు నెలల్లో రింగ్ రోడ్డు నిర్మాణ శంఖుస్థాపనకు వస్తానన్నారు. తెలంగాణలో రెండు జాతీయ రహదారులను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ జాతికి అంకితం చేశారు. శుక్రవారం రాష్ట్ర పర్యటనలో భాగంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ రూ.7,853కోట్ల జాతీయ రహదారులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. 10 జాతీయ రహదారులకు శంకుస్థాపన చేయగా... 2 జాతీయ రహదారులను జాతికి అంకితం చేశారు. దాదాపు 258 కిలో మీటర్ల జాతీయ రహదారుల విస్తరణకు గడ్కరీ శంకుస్థాపన చేశారు. 12 హైవేల విస్తరణ పనులకు ఆయన శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. ఏడు సీఆర్ఐఎఫ్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన కేంద్రమంత్రి.. ఇప్పటికే పూర్తయిన 96 కి.మీల పొడవైన జాతీయ రహదారులను జాతికి అంకితం చేశారు. జీఎంఆర్ ఎరీనా వద్ద హైవేల విస్తరణ పనులకు శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి.. అనంతరం ఇప్పటికే పూర్తయిన రెండు జాతీయ రహదారులను జాతికి అంకితం చేశారు. ఏడు సీఆర్ఐఎఫ్ ప్రాజెక్టులకు గడ్కరీ శంకుస్థాపన చేశారు. రాంసాన్ పల్లి నుంచి మంగళూరు వరకు 4 వరుసల రహదారిని జాతికి అంకితమిచ్చారు. రూ.8,000 కోట్లకు పైగా వ్యయంతో 460కి.మీ మేర 12 జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతోంది. ఇప్పటికే 96 కి.మీల రహదారి పనులు పూర్తయ్యాయి. రూ.1,614 కోట్లతో 47కి.మీ మేర 4 వరుసల రహదారి నిర్మాణం చేపట్టారు. రూ.4,927 కోట్లతో చేపట్టే.. 258 కి.మీ. హైవేల విస్తరణకు కేంద్ర మంత్రి గడ్కరీ శంకుస్థాపన చేశారు. జాతీయ రహదారుల ముఖచిత్రం మార్చివేసిన ఘనత డైనమిక్ మినిస్టర్ నితిన్ గడ్కరీదేనని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణ గేమ్ చేజంర్ గా రీజనల్ రింగ్ రోడ్డు ఉండబోతోందన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తయితే అభివృద్ధిలో తెలంగాణ ముందుంటుంద న్నారు. మోదీ హాయాంలో తెలంగాణలో 4,996కిమీ జాతీయ రహదారులు నిర్మించామన్నారు కిషన్ రెడ్డి.శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి ప్రశాంత్‌రెడ్డి ప్రసంగానికి ఆటంకం కలిగింది. ప్రశాంత్‌రెడ్డి ప్రసంగిస్తుండగా భాజపా శ్రేణులు జై శ్రీరామ్ నినాదాలు చేశారు. పెద్దఎత్తున నినాదాలు చేయడంతో కాసేపు సభలో గందరగోళం నెలకొంది. కిషన్‌రెడ్డి జోక్యం చేసుకొని కార్యకర్తలను వారించారు. అధికారిక కార్యక్రమంలో నినాదాలు వద్దని భాజపా శ్రేణులను ఆయన కోరారు. తెలంగాణ ప్రగతికి జాతీయ రహదారులు కీలకమని కేంద్ర రహదారుల సహాయమంత్రి వీకే సింగ్ పేర్కొన్నారు. నితిన్ గడ్కరీ చొరవతోనే తెలంగాణలో జాతీయ రహదారులు అభివృద్ధి చెందాయన్నారు. తెలంగాణ రహదారుల నిర్మాణం కోసం కిషన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. తెలంగాణలో పెండింగ్ ప్రాజక్టులను వీలైనంత త్వరగా పూర్తిచేస్తామని వీకే సింగ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం తరపున మంత్రి వేముల ప్రశాంతి రెడ్డి, ఎంపీలు కొత్త ప్రభాకర్ రెడ్డి, రాములు, బీబీ పాటిల్, రంజిత్ రెడ్డి, పసునూరి దయాకర్, మన్నె శ్రీనివాసరెడ్డి తదితరులు హాజరయ్యారు. అలాగే కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.

థర్మల్ స్టేషన్లలో బొగ్గు కొరత

(మొదటి పేజీ తరువాయి) అంతరాయం కారణంగా ఢిల్లీ మెట్రో, ఢిల్లీ ప్రభుత్వ ఆసుపత్రులతో సహా అనేక ముఖ్యమైన సంస్థలకు 24 గంటల విద్యుత్ సరఫరాలో సమస్య ఉండవచ్చని మంత్రి చెప్పారు.ప్రస్తుతం, ఢిల్లీలో విద్యుత్ డిమాండ్‌లో 30 శాతం ఈ పవర్ స్టేషన్ల ద్వారా తీరుతుందని, అవి బొగ్గు కొరతను ఎదుర్కొంటున్నాయని జైన్ చెప్పారు.ప్రభుత్వం పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తోందని, రాజధానిలోని కొన్ని ప్రాంతాల్లో ప్రజలకు విద్యుత్ అంతరాయం కలగకుండా చూసేందుకు అన్ని విధాలా కృషి చేస్తోందని మంత్రి చెప్పారు.వ్యవసాయ రంగానికి సరిపడా విద్యుత్ సరఫరా చేయడం లేదని ఆరోపిస్తూ రైతు సంఘం కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ గురువారం అమృత్‌సర్‌లో విద్యుత్ శాఖ మంత్రి ఇంటి ముందు నిరసన తెలిపింది.పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 40 శాతం పెరిగిందని పంజాబ్ విద్యుత్ శాఖ మంత్రి హర్భజన్ సింగ్ తెలిపారు.థర్మల్ పవర్ స్టేషన్లలో బొగ్గు కొరత కారణంగా జనసాంద్రత కలిగిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం తీవ్రమవుతుంది. ప్రభుత్వ యాజమాన్యంలోని ఉత్తరప్రదేశ్ రాజ్య విద్యుత్ ఉత్పాదన్ నిగమ్‌లో బొగ్గు సంక్షోభం కొనసాగుతోంది.

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 30 (అక్షర వెలుగు): రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు అబ్దుల్లాపూర్ మెట్ జె న్ న్ యూ ర్ ఎం కాలనీ లో యువజన విభాగ ంఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మొగుళ్ళ జీవన్ కుమార్ రెడ్డి గారు ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీ సోదరులు అతి పవిత్రంగా భావించే రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నారు..ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్ సర్పంచ్ చెరుకు కిరణ్ కుమార్ గౌడ్,యూత్ మండల్ అధ్యక్షుడు మొగుళ్ళ వినయ్ రెడ్డి .యూసుఫ్, పాషా, ఇస్మాయిల్, సాధిక్, ఫరాజ్, జంగీర్,సోను, ఫ్యసాల్, ఇంతియాజ్, సమీర్, అమీర్, ఆఫ్రిద్ ,ఇతరులు పాల్గొన్నారు..

అశ్వాపురంలో ఘనంగా తెలంగాణ జన సమితి పార్టీ 4 వ ఆవిర్భావం దినోత్సవం

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 29 (అక్షర వెలుగు): శుక్ర వారం అశ్వపురం మండలం లోని మొండికుంట, మల్లెలమడుగు గ్రామపంచాయతీలలో పార్టీ ఆవిర్భావం దినోత్సవంను మండల అధ్యక్షుడు సురకంటి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పగడాల కరుణాకర్ రెడ్డి జెండా ఎగురవేశారు.అనంతరం మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటు అయిన నాటినుండి రాష్ట్రంలో అధికార పార్టీ నేతలు ఎక్కడీకక్కడ భూముల, ఇసుక అక్రమాలు జరుగుతున్న, అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం పంటించుకోపోవడం చర్చనియాంసం అన్నారు. రాష్ట్రం లో వీచ్చల వీడీగా అవినీతి పేరిగిందనారు.అందుకని మేదావులు, విద్య వంతులు మేలుకోని సమసమాజం మార్పు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.మండల అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ ఎనిమిదిన్నర సంవత్సరాల కాలంలో అసమానతలు పెంచి పోషించిందని దోచుకున్న సొత్తు దాచుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు అని విమర్శిసించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పిప్పిల్ల శ్రీనివాస్ గుదురి శ్రీనివాస్ రెడ్డి కోలు రవి. ఉపెందర్, రామీడి. సంజీవరెడ్డి బురి.యాకయ్య శ్రీనివాసచారి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ ఉషా శారదను మర్యాదపూర్వకంగా కలిసిన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 29 (అక్షర వెలుగు): శుక్రవారం కరకగూడెం మండల తహసీల్దార్ గా బాధ్యత లు స్వీకరించిన ఉషా శారద ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మరియు మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు , మండల యువజన అధ్యక్షులు కుసుసోత్ సాగర్ , కార్యదర్శి షేక్ రఫీ గారు, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ ఎమ్మెల్యే అయితే ప్రజా సమస్యల పరిష్కారానికి కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళకూడదా... దళితబంధు ఎంపిక విషయంలో కలెక్టర్ గారిపై అనుచిత వ్యాఖ్యలు సబబు కాదు

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి

ములుగు, ఏప్రిల్ 29 (అక్షర వెలుగు): జిల్లా కేంద్రంలో దళిత బంధు ఎంపిక విషయంలో ములుగు కలెక్టర్ కృష్ణ ఆదిత్య గారిపై తెరాస నాయకులు అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకుని బహిరంగ క్షమాపణలు చెప్పాలి అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి గారు డిమాండ్ చేశారు తెరాస పార్టీ నాయకులు మేడారం జాతర పనుల కాంట్రాక్టు విషయంలో తెరాస పార్టీకి అనుగుణంగా ఉన్నవాళ్లకే కాంట్రాక్టు పనులు అప్పగించుకుని ఇప్పుడేమో వేరేవాళ్ళ మీద అబండాలు వేయడం సరైన పద్ధతి కాదని ఒక ప్రజా ప్రతినిధిగా ప్రజా క్షేత్రంలో ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకునే వ్యక్తిగా ప్రజా సమస్యలపై కలెక్టర్ కార్యాలయానికి పోతామే తప్ప ఇసుక క్వారీలకు ఎర్రమట్టి క్వారీలకు కాంట్రాక్టుల కొరకు మేము కలెక్టర్ కార్యాలయానికి వెల్లట్లేదని అన్నారు అధికార తెరాస పార్టీ నాయకులు తీసుకుని కలెక్టర్ గారిపై సీతక్క గారి పై అభియోగాలు మోపడం కరెక్టు కాదని అన్నారు కలెక్టర్ గారు దళిత బంధు అవగాహన సదస్సు పెట్టినప్పుడు అసలు డ్యూటీలో లేరని సెలవులో ఉన్నారని అన్నారు దళిత బంధు ఎంపిక రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన నియమ నిబంధనల ప్రకారమే జరిగిందని అంతే కాని దళిత బంధు నియమ నిబంధనలను ఉల్లంఘించి చేస్తే అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని అన్నారు కేవలం మా మీద అభియోగాలు మోపడమే వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు కాంట్రాక్టులు ఇసుక రీచులు ఎర్రమట్టి మైనింగ్ భూకబ్జాలు 95% సబ్సిడీ ట్రాక్టర్లు ఇలా ఎన్నో వారు వారి పార్టీ నాయకులకే ఇచుకున్నారని వాపోయారు తప్పులన్ని అధికార పార్టీ చేసి అభాండాలు మాపైన వేయడం కరెక్టు కాదని అన్నారు ఇంకోసారి ఇలా అనాలోచిత అర్థరహిత వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్ ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా పట్టణ అధ్యక్షుడు వంగ రవి యాదవ్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షకీల్ కిసాన్ సెల్ జిల్లా ప్రచార కార్యదర్శి నునేటి శ్యామ్ కార్యదర్శి శంకరయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు గుండా భిక్షపతి యాసం రవికుమార్ చింత నిప్పుల భిక్షపతి మాజీ వార్డు సభ్యులు ఓం ప్రకాష్ వార్డు సభ్యులు వెంకటేష్ బొడ సతీష్ జక్కుల సాంబయ్య గందే శ్రీను జాఫర్ రఘు మేడం రమణకర్ తదితరులు పాల్గొన్నారు.

టిఆర్ఎస్ ప్రభుత్వం ఇఫ్తార్ విందును ఏర్పాటు

నారాయపేట, ఏప్రిల్ 29 (అక్షర వెలుగు): నారాయణ పేట జిల్లా కేంద్రంలోని మెట్రో ఫంక్షన్ హాల్ లో పట్టణం మరియు మండలనికి టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో పాల్గొన్న పేట శాసనసభ్యులు రాజేంద్ర రెడ్డి, మొహసిన్ బాబా తదితరులు పాల్గొన్నారు.

గిరిజన యూనివర్సిటీ మరియు బస్ డిపో కోసం ఉద్యమించాలి

ములుగు, ఏప్రిల్ 29 (అక్షర వెలుగు): జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని మరియు జిల్లా కేంద్రంలో బస్సు డిపో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమ కార్యాచరణ కోసం సమావేశం రిటైర్డ్ ఉద్యోగుల కార్యాలయంలో మే 3 వ తేదీ మంగళవారం రోజు ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నామని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల భిక్షపతి గౌడ్ తెలియజేశారు దయచేసి వివిధ రాజకీయ పార్టీలు కుల సంఘాలు విద్యార్థి సంఘాలు రాజకీయాలకతీతంగా ములుగు జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు కోసం ములుగు అభివృద్ధి కోసం పనిచేయాలనుకునే ఉద్యమకారులు తప్పకుండా హాజరుకావాలని ముంజల బిక్షపతి అన్నారు ఇప్పుడున్న పరిస్థితుల్లో రాజకీయ నాయకులు ప్రభుత్వ అధికారులు ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఎందుకంటే ఒకరిమీద ఒకరు తిట్టుకోవడం జరుగుతుందని ముంజల బిక్షపతి అన్నారు నువ్వు అవినీతి అక్రమాలు చేస్తున్నావని నువ్వు అవినీతి అక్రమాలు చేస్తున్నావని ఈ విధంగా ఒకరి మీద ఒకరు తిట్టుకుంటున్నారు సామాన్య ప్రజలు చాలా బాధపడుతున్నారు ఎందుకంటే సామాన్య ప్రజలకు ఏమి న్యాయం జరగడం లేదు ఒకరిమీద ఒకరు ఆరోపణలు చేసుకోవడమే సరిపోతుందేమో అని బిక్షపతి అన్నారు దయచేసి ఇప్పటికైనా ములుగు అభివృద్ధి కావాలని కోరుకుంటే రాజకీయ పార్టీలు యువకులు యువత కుల సంఘాలు మేధావులు ఉద్యోగ సంఘాలు విద్యార్థి సంఘాలు మహిళా సంఘాలు కార్మిక సంఘాలు ప్రతి ఒక్కరు మూడవ తేదీన జరిగే సమావేశానికి హాజరుకావాలని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి ములుగు ప్రాంత ప్రజలకు పిలుపు ఇస్తున్నారు.

రైతులకు కోడి పిల్లలు పంపిణీ చేసిన శాస్త్రవేత్తలు

ములుగు, ఏప్రిల్ 29 (అక్షర వెలుగు): తాడ్వాయి మండల కేంద్రంలోని మేడారం ఊరట్టం కన్నేపల్లి కొత్తూరు రెడ్డి గూడెం ఎర్రగడ్డ అమరావతి కాలనీ బాస గూడెం గ్రామాలలో రైతులకు పశు పరిషోధన స్థానం వరంగల్ కు చెందిన శాస్త్రవేత్తలు డాక్టర్ అమరేశ్వరీ డాక్టర్ హనుమంతరావులు జిల్లా పశు వైద్యదికారి విజయ భాస్కర్ అధ్వర్యంలో లో 150మంది ఎస్టి సబ్ ప్లాన్ నుండి ప్రతి ఒక్కరికీ 12 చొప్పున ఉచితంగా రాజశ్రీ కోడి పిల్లలను పంపిణీ చేశారు డాక్టర్ అమరేశ్వరి డాక్టర్ హనుమంత రావు మాట్లాడుతు కోళ్లు పెంచుకొని ఆర్థికంగా పౌష్టి కంగా ఉండాలని సూచించారు 3 సంవత్సరాల వరకు ఈ గ్రామాల రైతులకు సేవ చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యదికారి నరసింహ సర్పంచులు బాబురావు శ్రీధర్ రైతులు చెర్ప రవీందర్ సిద్దబోయిన సురేందర్ జీవన్ రావు నిషాంత్ తదితరులు పాల్గొన్నారు.

పినపాక మండలం ఏడుళ్ల బయ్యారంలో పర్యటించిన ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 29 (అక్షర వెలుగు): పినపాక మండలం ఏడుళ్ల బయ్యారం గ్రామం లో శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ప్రజల ఆదరాభిమానాలు చూసి ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయిన బాధితులకు ఒక్కొక్క ఇంటికి 5000 ఆర్థిక సాయం అందించిన కాకులమర్రి లక్ష్మణ్ బాబు

ములుగు, ఏప్రిల్ 29 (అక్షర వెలుగు): మంగపేట మండలం శనిగకుంట గ్రామంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది ఈ అగ్నిప్రమాదం లో సుమారు 24 ఇండ్లు ఆహుతయ్యాయి నిలువనీడ కోల్పోయిన గిరిజన బాధిత కుటుంబాలకు తాను ఇక్కడ లేకున్నా ఇండ్లు కాలిన విషయం తెలుసుకున్న కాకులమర్రి లక్ష్మీ నరసింహారావు (లక్ష్మణ్ బాబు) సహృదయంతో ఈరోజు శనిగకుంట గ్రామంలో కాలిపోయిన 24 ఇండ్లకు ఇంటికి 5000 రూపాయల చొప్పున తన బృందం తో భాదితులకు ఒక లక్ష ఇరవై వేల రూపాయలు అందించి తన మానవత్వాన్ని చాటుకున్నాడు రెండు రోజులలో బాధిత కుటుంబాలకు బేడీషిట్స్ కూడ అందిస్తామని వారికి భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో ములుగు ఆర్.డి.ఓ రమాదేవి ఐటీడీఏ ఏ.పీ.ఓ పాల్గొన్నారు

చలన చిత్రం

వరుస సినిమాలతో సమంత బిజీ పుట్టినరోజు శుభాకాంక్షలకు కృతజ్ఞలు

స్టార్‌హీరోయిన్ సమంత ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీగా ఉంటోంది. వాటిలో ఒకటి యశోద. హరి, హరీష్‌లు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీదేవి మూవీస్ బ్యానర్‌పై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళంతో పాటుగా మిగతా భాషలలో కూడా ఈ సినిమాను రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో వరలక్ష్మి శరత్‌కుమార్, రావు రమేష్, ఉన్ని ముకుందన్, మురళీ శర్మ తదితరులు కీలక పాత్రలు పోషిస్తుండగా.. మణిశర్మ సంగీతమందిస్తున్నారు. అయితే, యశోద చిత్రం నుంచి ఫస్ట్ గ్లింప్స్‌ను మే 5, 2022న ఉదయం 11:07 గంటలకు విడుదల చేయబోతున్నట్టు చిత్రబృందం ప్రకటించింది. తాజాగా, 'కణ్మణి రాంబో ఖతీజా' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సమంత ప్రేక్షకులను నిరాశపరిచింది. మరి త్వరలో రాబోతున్న యశోద సినిమాతోనైనా హిట్ అందుకుంటుందేమో చూడాలి. ఇకపోతే ఏప్రిల్ 28న సమంత పుట్టినరోజు సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. అయితే సామ్ కు రౌడీ హీరో విజయ్ దేవరకొండ ఒక స్వీట్ సర్ప్రైజ్ ఇచ్చిన వీడియో వైరల్ అవుతోంది. తాజాగా విజయ్ దేవరకొండ, సమంత జంటగా నటిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కాశ్మీర్ లో జరుగుతుండగా, చిత్రబృందం అంతా కలిసి సామ్ ను ఫేక్ షూటింగ్ కోసం రెడీ చేసి, సడన్ గా బర్త్ డే విషెస్ చెప్పి థ్రిల్ చేశారు. పైగా అందరూ కలిసి సమంతతో కేక్ కట్ చేయించారు. దీనికి సంబంధించిన వీడియోను మేకర్స్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. తాజాగా ఈ థ్రిల్లింగ్ సర్ప్రైజ్ పై స్పందించిన సామ్ ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఇక సామ్ తనను విష్ చేసిన అభిమానులందరికీ థ్యాంక్స్ నోట్ కూడా రాసింది. 'నా పుట్టినరోజు సందర్భంగా ప్రేమ, శుభాకాంక్షలను కురిపించినందుకు మీ అందరికీ చాలా ధన్యవాదాలు! మీ అందరి నుండి నాకు లభించిన ప్రోత్సాహం, ప్రేరణ, సానుకూల వైబ్‌లకు నేను ఎప్పటికీ కృతజ్ఞురాలిని! నేను మిమ్మల్ని హృదయపూర్వకంగా ప్రేమిస్తున్నాను అంటూ ట్వీట్ చేసింది.

మోక్షజ్ఞ సినీ ఎంట్రీపై అభిమానుల ఆసక్తి

నందమూరి బాలకృష్ణ నట వారసుడు మోక్షజ్ఞ ఎంట్రీపై అభిమానులే కాదు సినీప్రేక్షకులు కూడా ఎంతగానో ఎదురుచూస్తున్నారు. గతంలో మోక్షజ్ఞ కోసం ప్రముఖ రైటర్ సాయి మాధవ్ బుర్ర ఓ కథను సిద్ధం చేశాడని, ఆ కథ బాలకృష్ణకు ఎంతగానో నచ్చిందని వార్తలు వచ్చాయి. అయితే అవన్ని అవాస్తవమేనని తెలిశాయి. తర్వాత కొన్ని రోజులకు బాలకృష్ణకు 'పైసా వసూల్' వంటి హిట్ ఇచ్చిన పూరీ దర్శకత్వంలో మోక్షజ్ఞ ఎంట్రీ ఉండబోతుంది అని ప్రచారం సాగింది. అది కూడా వట్టి పుకారు గానే మిగిలిపోయింది. అయితే తాజాగా మోక్షజ్ఞ, బాలకృష్ణ సినిమాతో ఎంట్రీ ఇవ్వనున్నట్లు తెలుస్తుంది. బాలకృష్ణ ప్రస్తుతం గోపిచంద్ మలినేని దర్శకత్వంలో మాస్ యాక్షన్ సినిమాను చేస్తున్నాడు. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి ఇటీవలే విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు విశేష స్పందన వచ్చింది. 'క్రాక్' వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత గోపిచంద్ మలినేని ఈ చిత్రాన్ని తెరకెక్కించడంతో నందమూరి అభిమానులతో పాటు ప్రేక్షకులలో కూడా ఎంతగానో ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలో తాజాగా మోక్షజ్ఞ గత రాత్రి చేసిన ట్వీట్ నెట్టంట వైరల్‌గా మారింది. మోక్షజ్ఞ తన ట్విట్టర్‌లో 'నైట్ షూట్ ఔట్ 107' అని ట్వీట్ చేశాడు. మోక్షజ్ఞ చేసిన ఈ ట్వీట్ సినీపరిశ్రమలో మరో చర్చకు దారి తీసింది. బాలకృష్ణ సినిమాతో మోక్షజ్ఞ ఎంట్రీ ఇవ్వనున్నాడా? అంటూ నెటీజన్లు కామెంట్స్ చేస్తున్నారు. అయితే నిజంగానే బాలకృష్ణతో కలిసి నటిస్తున్నాడా? లేదా షూటింగ్ చూద్దామని వచ్చాడా? అనేది తెలియాల్సి ఉంది.



పోటీపడి నటించిన తండ్రీకొడుకులు

కొరటాల తరహాలో మాస్‌ను మెప్పించేలా ఆచార్య

మెగాస్టార్ చిరంజీవి 'సైరా నరసింహారెడ్డి' చిత్రం తర్వాత నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'ఆచార్య'. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ కీలక పాత్ర పోషించాడు. తండ్రీ కొడుకులు తొలి సారిగా స్క్రీన్ షేర్ చేసుకుంటూండడంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆచార్య సినిమా కథ స్వయంగా అమ్మవారు వెలిసిన పుణ్యస్థలం ధర్మస్థలి. అక్కడ గురుకులంలో పెరిగి పెద్దవాడైన సిద్ధ (రామ్ చరణ్), అక్కడి ప్రజలకు అండగా నిలబడి అనుక్షణం ధర్మాన్ని రక్షిస్తుంటాడు. రాజకీయంగా ఎదగాలనుకున్న బసవ (సోనూసూద్) కన్ను ధర్మస్థలిపై పడుతుంది. దాన్ని చేజిక్కించు కోవాలని ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటాడు. కానీ ధర్మస్థలిని కాపాడుతున్న సిద్ధ అడ్డుతొలగిస్తేనే ధర్మస్థలి తన సొంతమవుతుందని భావించిన బసవ అతడి అనుచరులు సిద్ధ మీద అటాక్ చేస్తారు. ఆ క్రమంలో గాయపడిన అతడ్ని కొందరు కాపాడుతారు. ఇంతలో బసవ కారణంగా.. అక్కడ ధర్మం మంటగలిసి అధర్మం పేట్రేగుతుండడంతో దాన్ని అడ్డుకోడానికి ఆ ప్రాంతంలోకి అడుగుపెడతాడు ఆచార్య (చిరంజీవి). బసవ అతడి గ్యాంగ్ చేసే అరాచకాల్ని ఒకొక్కటిగా ఎండగడుతూ ఉంటాడు. ఇంతకీ ఆచార్య ఎవరు? సిద్ధకి, అతడికి సంబంధం ఏంటి? చివరికి ఆచార్య ధర్మస్థలిని ఏ విధంగా కాపాడుతాడు? అనేదే మిగతాకథ. కథాకథనాల్ని దానికి తగ్గ స్థాయిలోనే రాసుకున్నాడు దర్శకుడు కొరటాల శివ. ధర్మస్థలి అనే ఆధ్యాత్మిక ప్రాంతం.. దాన్ని సమ్ముకొని తమ అస్థిత్వాన్ని కాపాడుకోవాలి అనుకుంటున్న జనం.. అక్కడ ధర్మం నిలవాలని తపించే ఒక యువకుడి నేపథ్యంలో సాగిన కథ ..అయినప్పటికీ కొరటాల కథాకథనాలకు మెగా తండ్రీ కొడుకులే ప్రాణం పోశారు. ఫస్టాఫ్ అంతా చిరంజీవి తన నటన, నృత్యం, యాక్షన్‌తో అభిమానులకు మంచి అనుభూతిని అందిస్తారు. కాకపోతే గత చిత్రాల మాదిరిగా ఆయన అరువులు, కేకలతో కాకుండా ఒక స్టైల్లో తనదైన శైలిలో డైలాగ్స్ తో మెప్పిస్తారు. ఇక సెకండాఫ్ నుంచి సిద్ధ పాత్రధారి రామ్ చరణ్ ఎంటర్ అయినప్పటి నుంచి కథనం మరింత ఆసక్తిగా మారుతుంది. అలాగే నక్సల్స్ గా తండ్రీ కొడుకుల సన్నివేశాలు మెప్పిస్తాయి. కాకపోతే ఇది వరకటిలా నక్సల్స్ ప్రభావం అంతగా లేదు కాబట్టి.. ఇప్పటి పరిస్థితులకు అది అంతగా సింకవలేదు అనిపిస్తుంది. ఇక ఇద్దరూ కలిసి చిందేసిన భలే బంజారా పాట అభిమానుల్ని బాగా అలరిస్తుంది. అలాగే సిద్ధగా రామ చరణ్

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com